సాక్షి
పల్నాడు
సోమవారం। 18। సెప్టెంబర్। 2023



ఘనంగా విశ్వకర్మ జయంతి

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం విశ్వకర్మ జయంత్యుత్సవం వైభవంగా నిర్వహించారు. జెడ్పీ అకౌంట్స్ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సాగరమాత గుడిలో సందడి

విజయపురిసౌత్: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆదివారం సాగర్‌మాత పుణ్యక్షేత్రానికి తరలి వచ్చారు. పూజలు చేశారు.

బండ్లమ్మ అమ్మవారికి పూజలు



పిట్టలవానిపాలెం: చందోలులోని బగళాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అభయ ప్రదాయినిగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు.

న్యూస్‌రీల్

జగనన్నకు చెబుదాం నేడు రద్దు

నరసరావుపేట: వినాయక చవితి పండగ సందర్భంగా పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన (జగనన్నకు చెబుదాం) స్పందన కార్యక్రమం రద్దు చేసినట్లు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చే ప్రజలు గమనించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత




గుంటూరు మెడికల్: వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ చూసుకోవాలని, ఈ బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి గుంటూరు రీజియన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.నారాయణ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆదివారం గుంటూరు గాంధీపార్కు వద్ద, మార్కెట్‌సెంటర్‌లో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనలిస్ట్ వెంకటేశ్వరరావు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 524.90 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 855.20 అడుగుల వద్ద ఉంది.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద ఆదివారం 2,212 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 76, బ్యాంక్ కెనాల్‌కు 532, తూర్పు కెనాల్‌కు 340, పశ్చిమ కెనాల్‌కు 130, నిజాంపట్నం కాలువకు 270, కొమ్మమూరు కాల్వకు 532 క్యూసెక్కులు విడుదల చేశారు.

జనగణనాథా జైజైజై

ప్రమథగణాలు గణగణమంటూ ముందు కదిలివచ్చాయో ఏమో.. గణపతి ఆలయాలు సుమనోహరమై మెరుస్తున్నాయి. మూషికవాహనం భువికేసి దూసుకొచ్చిందో ఏమో.. గుడిగంటలు ఓం నమో విఘ్నేశాయ అంటూ మార్మోగుతున్నాయి. ఆదిదంపతులు ఆనందతాండవమాడుతున్నారో ఏమో.. ప్రణవనాదం లయబద్ధంగా లంబోదరుని కీర్తిస్తోంది. వీణాపాణీ పార్వతీతనయుడికి స్వాగతం పలుకుతోందో ఏమో.. దమరుకనాదం వేదంలా ఘోషిస్తోంది. ఏకదంతుడు చెంతనే ఉన్నట్టు లోకమే పరవశిస్తోందో ఏమో.. ప్రతిమదీ.. విఘ్నేశుని పూజకు వేళాయె అంటూ నినదిస్తోంది. వినాయక చవితి ఉత్సవాలకు జిల్లా ముస్తాబైంది. ఊరూవాడా చలువ పందిళ్లు వెలిశాయి.

వైవిధ్య వేడుక.. ఐక్యతకు ప్రతీక

- ఏటేటా సందడి రెట్టింపు
- ఊరూరా కొలువుదీరుతున్న బొజ్జ గణపయ్య
- పట్టణం, పల్లెల్లో యువత చొరవ
- నేడు వినాయక చవితి



'సుమ'నోహర రూపాయ : నరసరావుపేట శ్రీరాంపురంలో పూల అలంకరణలో గణనాథుడు



కను'బొమ్మలో' కొలువై : పూజకు సిద్ధమైన గణపతి

సత్తెనపల్లి: వినాయక చవితి పండగ అంటే అందరిలోనూ ఉత్సాహం. వేడుకలను వైభవంగా, విభిన్నంగా, గత ఏడాదికి మించి చేయాలనే తపన. పండగకు పది, పదిహేను రోజుల ముందు నుంచే ఏర్పాట్లలో భక్తులు నిమగ్నమవుతారు. చందాల వసూలు, మంటపాల నిర్మాణం, డీజే, ఆర్కెస్ట్రా.. ఇలా ప్రతి అంశంలోనూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఒకప్పుడు వేడుకలు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లోనే జరిగేవి. నేడు గ్రామీణ ప్రాంతాల్లోనూ పట్టణాలకు ఏమాత్రమూ తీసిపోకుండా నిర్వహిస్తున్నారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. సత్తెనపల్లి పట్టణంతోపాటు సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు, పెదకూరపాడు, అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాల్లో వందలాది విగ్రహాలు కొలువుదీరుతున్నాయి. చివరకు మారుమూల పల్లెల్లో సైతం వీధివీధినా గణనాథులను కొలువుదీర్చి ఆరాధిస్తున్నారు. వేడుకల నిర్వహణలో పూర్తిగా యువత ముందుండి నడిపిస్తున్నారు. చిన్నా, పెద్ద, పేద, ధనిక, కుల, మతాలకు అతీతంగా అందరినీ వేడుకల్లో భాగస్వాములు చేస్తున్నారు.



ముత్యాల పందిరి : సిద్ధమైన గణపతి మండపం

సెలవు పెట్టి.. సందడి చేసి..

హైదరాబాద్, బెంగళూరు, తదితర నగర ప్రాంతాల్లో సాఫ్ట్‌వేర్, ఇతరత్రా రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువకులు వినాయక చవితి పండగ సమయంలో కచ్చితంగా స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. ఉద్యోగాలకు సెలవు పెట్టడమో, కుదరని పక్షంలో వర్క్ ఫ్రం హోం ఆప్షన్‌ను ఎంచుకుని పల్లెల్లో ప్రత్యక్షమవుతున్నారు. ఇతర దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు సైతం ఇతరత్రా సందర్భాలను కాదనుకుని వినాయక చవితి సమయంలో మాత్రం సొంతూళ్లకు చేరుకుంటున్నారు. వీరంతా ముందుండి వేడుకలు నడిపిస్తున్నారు. వీరి ఉత్సాహాన్ని చూసి స్థానికులు కూడా ప్రోత్సహించడంతో పాటు వేడుకల్లో భాగస్వాములవుతున్నారు.

ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు..

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పల్లెల్లో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ప్రత్యక్షమవుతున్నాయి. వీటిలో పది, పదిహేను రోజుల ముందు నుంచే చర్చ మొదలవుతోంది. చందాల వివరాలు, వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లు, ఎవరెవరు ఏయే సహకారం అందిస్తున్నారన్న సమాచారాన్ని అందులో షేర్ చేస్తున్నారు. మంటపాల వద్ద సందడి, నిమజ్జనోత్సవ దృశ్యాలను సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించి వీడియోలు, ఫొటోలను వాట్సాప్ గ్రూపుల్లో పెడుతున్నారు. తద్వారా ఇతర ప్రాంతాల్లో ఉంటూ అనివార్య కారణాల వల్ల ఊళ్లకు రాలేకపోతున్న వారికి కూడా ఆనందాన్ని పంచుతున్నారు.

సామాజిక బాధ్యత మరవొద్దు

పట్టణాలతో పాటు పల్లెల్లోనూ గణేశ్ వేడుకలు వైభవంగా నిర్వహిస్తుండడం శుభ పరిణామం. ఇది ఐక్యతకు, సామరస్యానికి దోహదపడుతోంది. కానీ ఇందులో సామాజిక బాధ్యతనూ విస్మరించరాదు. ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. దీని వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయి. జలచరాలకు ప్రమాదం ఏర్పడుతోంది. మనుషులకూ కాలుష్యపు పోటు తప్పడం లేదు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఆలోచించి మట్టి గణపయ్యలను ఆరాధించాల్సిన అవసరముంది. అప్పుడు మాత్రమే ఈ వేడుకలకు అర్థం, పరమార్థం ఉంటుంది. గణనాథుని చల్లని దీవెనలూ దక్కుతాయి.

ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి సీఎం కృషి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా



చేబ్రోలు: ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ శాఖ మంత్రి షేక్ బెపారి అంజాద్ బాషా చెప్పారు. వడ్లమూడి గ్రామంలో రూ.60 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ షాదీఖానా ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. సమావేశానికి డీసీఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు అధ్యక్షత వహించారు. మంత్రి అంజద్ బాషాతోపాటు శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు హాజరయ్యారు. మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు డెప్యూటీ సీఎం పదవి ఇచ్చిన ఘనత సీఎంకి దక్కుతోందన్నారు. శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ఆయేషా ఇంటికి సీబీఐ బృందం

తెనాలిరూరల్: 2007లో హత్యకు గురైన గుంటూరు జిల్లా తెనాలికి చెందిన విద్యార్థిని ఆయేషా మీరా కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆదివారం సాయంత్రం తెనాలి వచ్చారు. సీబీఐ ఏఎస్పీ సీఆర్ దాస్ బృందం ఆయేషా తల్లిదండ్రులు షంషద్‌బేగం, ఇక్బాల్‌బాషాలతో మాట్లాడారు. అనంతరం షంషద్‌బేగం విలేకర్లతో మాట్లాడారు. మరోమారు లిఖితపూర్వక స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరారని, తాము నిరాకరించామని తెలిపారు. తమ మత విశ్వాసాలకు విరుద్ధంగా రీపోస్ట్‌మార్టమ్‌కు అంగీకరించామని, ఆయేషా సమాధిలోని అవశేషాలను 2019 డిసెంబరులో తీసుకెళ్లి, తిరిగి తెస్తామని ఇప్పటివరకు పట్టించుకోకపోవడంపై సీబీఐ అధికారుల బృందాన్ని ప్రశ్నించినట్టు వివరించారు.

నిజాయతీకి నిలువుటద్దం వావిలాల

- ఆయన నిరాడంబరుడు
- మహాత్ముని గౌరవించుకోవడం మన బాధ్యత
- ఏటా ఘనంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



స్మృతివనంలో వావిలాల విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి అంబటి రాంబాబు



పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటం చేసి, శాసనసభ్యునిగా పనిచేసి, అనేక ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసి, ఆంధ్ర గాంధీగా ప్రజల మన్ననలను పొందిన వావిలాల గోపాలకృష్ణయ్య నిరాడంబర జీవితం ఆయనకే సాధ్యమని రాష్ట్ర జవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వావిలాల స్మృతి వనంలో ఆదివారం జరిగిన వావిలాల 118వ జయంత్యుత్సవంలో మంత్రి అంబటి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాల్లో ఆయనలా నిజాయతీగా పనిచేయలేమని, అయితే నిజాయతీగా జీవించిన వారిని నేటి తరానికి స్ఫూర్తిగా గౌరవించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వావిలాలకు నియోజకవర్గంలో సముచిత స్థానం కల్పిస్తున్నామన్నారు. ఏటా ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాలుగుసార్లు శాసనసభ్యునిగా పని చేసి జాతీయస్థాయిలో సత్తెనపల్లికి ఎనలేని కీర్తిని తీసుకొచ్చిన వావిలాల గోపాలకృష్ణయ్య మన సత్తెనపల్లి చెందిన వారు కావడం మనకు గర్వకారణమన్నారు.

నేటి తరానికి స్ఫూర్తి

గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ వావిలాల గోపాలకృష్ణయ్య ఆశయాల సాధనలో నేను సైతం భాగస్వాముడిని కావడం ఆనందంగా ఉందన్నారు. నేటి తరానికి వావిలాల స్ఫూర్తిని తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చలంచర్ల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు మాట్లాడారు. వావిలాల మనవడు మన్నవ సోడేకర్ సారథ్యంలో సాగిన ఈ కార్యక్రమానికి, ప్రజ్వలన సేవా సంస్థ బాధ్యుడు బండి పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. అనంతరం వావిలాల జయంతిని పురస్కరించుకొని పేద మహిళలు, వృద్ధులకు మంత్రి దుస్తులను పంపిణీ చేశారు. ముందుగా వావిలాల స్మృతి వనంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రముఖులను సన్మానించారు. కార్యక్రమంలో గుంటూరు వావిలాల సంస్థ బాధ్యులు సత్యం, లీలావతి, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ, వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్లు రాయపాటి పురుషోత్తమరావు, ఏపూరి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, నాయకులు నక్కా శ్రీనివాసరావు, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, షేక్ యలవర్తిపాటి ఈసా, సంకటి శ్యాంసన్, చిలుకా జయపాల్ తదితరులు ఉన్నారు.

భగవాన్ విశ్వకర్మ జయంత్యుత్సవం



భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించిన కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి తదితరులు

నరసరావుపేట: దేవశ్రీ విశ్వకర్మ భగవాన్ సమాజంలో చేతివృత్తులను సృష్టించి వాటికున్న ఉన్నత విలువను తెలియజెప్పారని కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. విశ్వకర్మకు ఎనిమిది చేతులు ఉంటే అందులో ఐదు చేతుల్లో వృత్తుల చిహ్నాలు ఉంటాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డీఆర్ఓ కె.వినాయకం, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గురువాచారితో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో 18 రకాల వృత్తులు ఉంటే అందులో మనకు సంబంధించి ఎనిమిది రకాల వృత్తులు ఉన్నాయన్నారు. చేతివృత్తుల వారికి ఐదుశాతం రాయితీపై ప్రభుత్వం రుణ సౌకర్యం కల్పిస్తుందన్నారు. తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే రెట్టింపు అందజేస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని పేర్కొన్నారు. సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను అయన సృష్టించారన్నారు. కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్ప, కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సబ్‌కోర్టు పీపీ బుచ్చిదంతాచారి, గిరిజన, ముదిరాజు కార్పొరేషన్ల డైరెక్టర్లు పాలపర్తి వెంకటేశ్వరరావు, ఇ.ఎం.స్వామి, జిల్లా వడ్డెర కార్పొరేషన్ సభ్యుడు వేముల శివ, విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు, వెనుకబడిన తరగతుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



మంత్రి అంబటి వినాయక చవితి శుభాకాంక్షలు



సత్తెనపల్లి: వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో కాలుష్య రహితంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలని, రంగులతో కూడిన బొమ్మలను దూరం చేయాలన్నారు. నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.

మంత్రి రజిని వినాయక చవితి శుభాకాంక్షలు



చిలకలూరిపేట: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు తమ ఆకాంక్షలకు అనుగుణంగా చేసే ప్రయత్నాలను సఫలం చేసుకొనే ప్రయత్నంలో ఎదురయ్యే అడ్డంకులు తొలగించాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారని తెలిపారు. భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ గణనాథుడిని హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారని చెప్పారు. శాంతి సౌభాగ్యాలతో జీవితాన్ని గడపటానికి అవసరమైన శక్తిని ప్రజలకు కలిగించాలని తాను విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా ఆరోగ్యమిత్ర ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

నరసరావుపేట: పల్నాడు జిల్లా ఏపీ ఆరోగ్యమిత్ర అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సరికొండ సాయిబాబారాజు, కొమ్ము శివనాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఏపీ ఆరోగ్యమిత్ర దళిత, గిరిజన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి సమక్షంలో గుంటూరురోడ్డులోని కొండవీడు ఈఎస్‌టీ హాస్పిటల్ సముదాయంలో నిర్వహించిన సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకాని అప్పారావు వ్యవహరించారు. ఉపాధ్యక్షులుగా కర్పూరపు సుధాకర్, కార్యదర్శిగా సింగంశెట్టి వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా ఏ.రమేష్‌నాయక్, కోశాధికారిగా జుజ్జూరు లక్ష్మీ రోజారమణి, ఉప కోశాధికారిగా ఎ.అశోక్, యూనియన్ గౌరవ సలహాదారునిగా పూజారి పూర్ణచంద్రరావు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొమ్మలవరపు శ్రీనివాసరావు, గౌరవ సలహాదారుడు పూజారి పూర్ణచంద్రబాబు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఎం.చంద్రయ్య, వీరాంజనేయులు, గోపి, బాజీ బాబు, రామాంజనేయులను ఎన్నుకున్నారు. కార్యవర్గం రెండేళ్లపాటు కొనసాగుతుందని ఎన్నికల అధికారి అప్పారావు తెలిపారు.



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు, హాజరైన ప్రతినిధులు

నూతన తీర్పుల అధ్యయనం అవసరం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు

గుంటూరు లీగల్: సుప్రీంకోర్టు, హైకోర్టుల నుంచి వస్తున్న నూతన తీర్పుల్ని న్యాయమూర్తులు అధ్యయనం చేయాలని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో రెండో రోజు ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్థసారథి అధ్యక్షత వహించారు. జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు మాట్లాడుతూ చట్టాల్లో వస్తున్న మార్పుల్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గుంటూరు ఒకటో అడిషనల్ జిల్లా జడ్జి సీహెచ్. రాజగోపాలరావు, మూడో అడిషనల్ జిల్లా జడ్జి జి.అర్చన, నాలుగో అడిషనల్ జిల్లా జడ్జి ఆర్. శరత్ బాబు, పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతారామ కృష్ణారావు, తెనాలి పదకొండో అడిషనల్ జిల్లా జడ్జి ఎం.వెంగయ్య, గురజాల పదో అడిషనల్ జిల్లా జడ్జి కె.జయకుమార్, జిల్లాలోని సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ సోమయాజులు, వేదికపై ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

డిమాండ్ ఉన్న కోర్సులపై శిక్షణ ఇవ్వాలి

ఏపీఎస్ఎస్‌డీసీ కార్యక్రమాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

నరసరావుపేట: నిరుద్యోగ యువతీ, యువకులకు మరిన్ని మెరుగైన, మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులపై శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ డిపార్టుమెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) నిర్వహిస్తున్న కార్యక్రమాలపై డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ (డీఎస్‌డీసీ) 2023–2024 నిర్వహించబోతున్న కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ అధ్యక్షతన సంకల్ప్ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో నిర్వహిస్తున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపయోగపడే కార్యక్రమాలైన జాబ్ మేళా, స్కిల్ హబ్ ట్రైనింగ్స్, స్కిల్ కాలేజీ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీలలో నిర్వహిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలపై సమీక్షించారు. ఈనెల 23న నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజీ(ఎన్ఈసీ)లో నిర్వహించబోతున్న స్కిల్ డెవలప్‌మెంట్ జాబ్ మేళా వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి కే.సంజీవరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్, అధికారులు

వేకువజామున విషాదం

- ముగ్గురు యువకుల దుర్మరణం
- మద్దిరాలపాడు హైవేపై ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్
- వినాయక విగ్రహానికి అడ్వాన్స్ ఇచ్చి తిరుగు ప్రయాణంలో ఘటన



మర్రిబోయిన గోపి (ఫైల్)



మర్రిబోయిన మణికంఠ (ఫైల్)



బత్తిన అరవింద్ (ఫైల్)



ఘటనా స్థలంలో యువకుల మృతదేహాలు

నాగులుప్పలపాడు/మేదరమెట్ల: వినాయక చవితికి గ్రామంలో ఏర్పాటు చేసే విగ్రహాన్ని కొనుగోలు చేసేందుకు అడ్వాన్స్ ఇచ్చి బైక్‌పై తిరిగి వెళ్తుండగా ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మద్దిరాలపాడు సమీపంలోని 216 జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాలు.. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన మర్రిబోయిన గోపి(27) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. అమ్మవారి కొలుపులు, వినాయక చవితి పండుగ నేపథ్యంలో గ్రామానికి వచ్చాడు. అదే గ్రామానికి చెందిన బత్తిన అరవింద్(19), మర్రిబోయిన మణికంఠ(21)లతో కలసి శనివారం రాత్రంతా గ్రామంలో జరిగిన అమ్మవారి కొలుపుల్లో సంతోషంగా గడిపారు. ఆదివారం వేకువజామున 4 గంటల సమయంలో ఒంగోలు వెళ్లి వినాయక విగ్రహానికి అడ్వాన్సు ఇచ్చారు. తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో మద్దిరాలపాడు గ్రామం వద్ద 216 జాతీయ రహదారిపై పంక్చరు పడిన లారీ ఆగి ఉంది. దీనిని గమనించని యువకులు తమ మోటారు సైకిల్‌తో వెళ్లి బలంగా ఢీకొట్టడంతో ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ భక్తవత్సల రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు.

పమిడిపాడులో విషాదఛాయలు:

గ్రామానికి చెందిన మర్రిబోయిన గోపి(30) ఐదేళ్లుగా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. మూడేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఏడాది పాప ఉంది. మూడు రోజుల క్రితమే పాపకు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంతలోనే కొలుపులకు అని వెళ్లిన వ్యక్తి విగత జీవిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గోపీకి కవల సోదరుడు ఉన్నాడు. మర్రిబోయిన మణికంఠ(22) తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కుమారుడు. తండ్రి ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. డిగ్రీ డిస్‌కంటిన్యూ చేసి ఖాళీగా ఉన్నాడు. వివాహం కాలేదు. బత్తిన అరవింద్(21) తల్లిదండ్రులకు రెండో సంతానం. వివాహం కాలేదు. తండ్రి గొర్రెల కాపరి. చేతికి అందివచ్చిన బిడ్డలను మృత్యువు కబళించడంతో ఆ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతం.

ఉద్యోగుల ఐక్యతతోనే సమష్టి విజయాలు: బొప్పరాజు

గుంటూరు వెస్ట్: ఉద్యోగులు ఐకమత్యంగా ఉంటే సమష్టి విజయాలు సాధించవచ్చని ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఆదివారం జరిగిన 17వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పని పెరుగుతున్నా ఆ మేరకు సిబ్బంది పెరగకపోవడంతో ఉన్న ఉద్యోగులపైనే భారం పడుతోందన్నారు. దీనివల్ల ఉద్యోగులు విపరీతమైన ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. అక్టోబర్ 1న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని బొప్పరాజు కోరారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రెవెన్యూ శాఖ కీలక భూమిక పోషిస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు శాంతియుత ధర్నాలు, నిరసనలు తెలిపామన్నారు. కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా తరఫున తీవ్రంగా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు విద్యార్థి ఎంపిక



వేటపాలెం: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.జ్యోతేంద్ర ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి ఎంపికల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–17 బాలుర జట్టుకు ఎంపికైనట్లు హెచ్ఎం జీ శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. బూదవాడలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థిని పీఈటీలు ఎం.సీతాదేవి, యు.హనుమంతరావు అభినందించారు.

పదోన్నతి పొందిన న్యాయమూర్తులకు సన్మానం



డీఎల్ఎస్ఏ కార్యదర్శి చంద్రమౌళీశ్వరికి విఘ్నేశ్వరుని చిత్రపటాన్ని అందజేస్తున్న న్యాయమూర్తులు

గుంటూరు లీగల్: సీనియర్ సివిల్ జడ్జిలుగా పని చేస్తూ ఇటీవల పదోన్నతి పొందిన గుంటూరు జిల్లాలోని ముగ్గురు న్యాయమూర్తుల్ని ఘనంగా సన్మానించారు. తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు పదోన్నతిపై రాజమహేంద్రవరంలోని 8వ అడిషనల్ జిల్లా కోర్టుకు, గుంటూరు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.చంద్రమౌళీశ్వరి పదోన్నతిపై పెద్దాపురంలోని ఏడో అడిషనల్ జిల్లా కోర్టుకు, బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బి.సాధుబాబు పదోన్నతిపై అనంతపురంలోని 8వ అడిషనల్ జిల్లా కోర్టుకు జిల్లా జడ్జిలుగా నియమితులైయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో ఆదివారం జరిగిన సమావేశం అనంతరం న్యాయమూర్తుల్ని సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో పాటు విఘ్నేశ్వరుని చిత్రపటాన్ని అందజేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్థసారథి, జిల్లా జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు పాల్గొన్నారు.

భగవాన్ విశ్వకర్మ ప్రపంచ సృష్టికర్త

నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, పోలీసు అధికారులు



కార్యాలయంలో విశ్వకర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట: భగవాన్ విరాట్ విశ్వకర్మ ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ పల్నాడు జిల్లా ప్రజలందరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది సెప్టెంబరు 17న విశ్వకర్మ పూజను నిర్వహిస్తారని, జయంతిని భారతీయ శ్రామిక దినోత్సవంగా కూడా భావిస్తారన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, డీఎస్పీ కేవీ మహేష్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

సత్తెనపల్లి డీఎస్పీ ఆదినారాయణ



సత్తెనపల్లి: వినాయక చవితి ఉత్సవాలకు పోలీసుల అనుమతులు తప్పనిసరి అని సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో ఆదివారం ఆయన మాట్లాడారు. ఉత్సవ నిర్వాహకులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తులను సమర్పించాక, వాటిని పూర్తిగా పరిశీలించిన అనంతరమే అనుమతులను మంజూరు చేయాలన్నారు.మండపాల ఏర్పాటుకు స్థల యజమానులు, అగ్నిమాపక, విద్యుత్ శాఖ నుంచి అనుమతులు ఉండాలని, వీటిని దరఖాస్తుకు జత చేయాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు, భద్రత చర్యలను పాటించాలని ఆదేశించారు. బలవంతపు వసూళ్లు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటి వరకు ఐదు నుంచి తొమ్మిది అడుగుల విగ్రహాలకు సంబంధించి సబ్ డివిజన్ వ్యాప్తంగా 271 దరఖాస్తులు వచ్చాయన్నారు.















EDUCATION

■ Long Term EAMCET (MPC-BiPC) APOSS ద్వారా డైరెక్ట్-10th/ఓపెన్‌లో ఇంటర్‌కు దూరవిద్యా ద్వారాBA/ B.Com/B.Sc/M.A/M.Com/ M.Sc/ MBA/ MCAలకు శ్రీవర్షిణి కోచింగ్‌సెంటర్ 2/6, బ్రాడీపేట, గుంటూరు. 9440214812

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog. Universities in India. (for Discontinued) Exams in September/October ✆ : 73383 76874

REAL ESTATE

■ శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లికార్జునపురం కాలనీ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & జనచైతన్య వెంచర్‌లో ఉన్న ప్లాట్స్ అ/కొ. సెల్: 9848986831

FLAT FOR SALE

■ మై హోమ్ బృందావన్ అపార్ట్‌మెంట్ ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా ఏ.టి.అగ్రహారం నందు 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ (1710 చ.అ.లు- క్రొత్తగా నిర్మించిన మరియు రెడీ టూ ఆక్యుపై) అమ్మకమునకు కలదు.సంప్ర: 9885052520

PLOT FOR SALE

■ ఒకే పెట్టుబడిపై 3 ఆదాయాలు+ప్రాపర్టీ, అద్దంకి టు ముండ్లమూరు మండలంలో అవకాశో మహాగని శ్రీగంధం 5సం॥ల నుండి కస్టమర్‌కి సంవత్సరానికి లక్షలలో ఆదాయం 94905 17066

■ వేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి ముఖ ద్వారమైన సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌కు 2కి.మీ దూరంలో మున్సిపాలిటి పరిధిలోని NH హైవే ఫేసింగ్ అనుకొని 2, 3 సెంట్లతో మంచి కొలతలు కలిగిన ఇళ్ళ స్థలాలు అందరికి అందుబాటు ధరలో కలవు. నం॥ 9848811288, 8555045899

SERVICES

BUSINESS OFFER

■ Gamgana Flutures కంపెనీలో కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఆర్థిక ఆదాయం పొందే గొప్ప అవకాశం, డైలీ బ్యాంక్ ట్రాన్స్‌వర్, Dont Miss సంప్ర॥ 7396065388

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

OLD AGE HOME

■ రామకృష్ణ హోం కేర్ సర్వీస్ (డీలక్స్) విజయవాడ, హైదరాబాద్ 24 గంటలు వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F మీ ఇంటికి పంపగలము. ✆ 94413 84123, 94413 86123.

WANTED

■ గుంటూరు సిటీలోని ప్రముఖ వ్యాపార సంస్థ నందు పనిచేయుటకు MBA ఆర్హ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 8121077839, 086382327839

■ గుంటూరు హోమ్ హెల్త్ కేర్ సర్వీసెస్. శ్రీమంతుల ఇళ్ళలో పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ మగ స్టాఫ్ కావలెను. జీ: 15000/- to 25,000/- ఫ్రీఫుడ్+రూమ్. 9392442511, 9010996737

■ గుంటూరు హోమ్ హెల్త్ కేర్ సర్వీసెస్. శ్రీమంతుల ఇళ్ళలో పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ మగ స్టాఫ్ కావలెను. జీ: 15000/- to 25,000/- ఫ్రీఫుడ్+రూమ్. 9866781118, 9010996737

■ గుంటూరు, కాకానిరోడ్ + అరండల్‌పేటలో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ 10 కావలెను. నో టార్గెట్స్, జీ: 8000-15,000/-, Time: 9am-6pm, P/T, F/T స్పాట్ జాయినింగ్. 7780169458, 9985208875

■ గుంటూరు సిటీలోని ప్రముఖ గ్యాస్ కంపెనీ నందుపనిచేయుటకు డెలివరీబాయ్స్ కావలెను సొంత ఆటో గలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైనజీతం 9000369657, 9110734255

■ సత్తెనపల్లి ఆఫీస్ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జి సంప్ర॥ 7013894058

■ అర్జంట్‌గా కావలెను. Ltd కంపెనీలో కం॥ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, అకౌంటెంట్స్, టెలికాలర్స్, ఆఫీస్ ఇన్‌చార్జ్, మనిషిపరి, సూ॥వైజర్స్, ఆఫీస్ క్లర్క్స్, బాయ్స్, హెల్పర్స్, అ: 10th-PG, 7993976590

■ గుంటూరులో చదల నివారణ పని చేయుటకు వర్కర్స్ పురుషులు కావలెను. వయస్సు: 18-40, టైమ్: 9am-6pm. సంప్ర॥ 7013674154

■ మా ఆఫీసు తరుపున వివిధ నగరాల లో ఫీల్డ్ వర్క్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. సంప్ర॥ 8886563557, 8801153044

■ Urgent need Mother Teachers English, Physics, Chemistry, Social and Vice Principals for Reputed Schools. 8885356929

■ ప్రముఖ గోవా, బ్యాంకాక్ టూరిజం కంపెనీ నందు పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులు, స్టూడెంట్స్, వాలంటీర్లకు అవకాశం కలదు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 96761 23463

■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు P/T, F/T వెయిటర్లు, సప్లయర్లు కావలెను. రూం+భోజన సౌకర్యం సంప్రదించండి: 9573271161, 8143198968

■ గుంటూరులోని ప్రముఖ DDUGKY Skill Developement Institute నందు వర్క్ చేయుటకు M.S.Office, Electrical & Electronics, Spoken English ట్రైనర్లు కావలెను. & ప్రముఖ Infra కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన లేడి టెలికాలర్స్ కావలెను. 8123484041, 9985443358

■ బాలాజీ హోం కేర్ సర్వీస్ (డీలక్స్) VJA, HYD. శ్రీమంతుల ఇళ్ళలో ముసలివారికి సేవ చేయుటకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు 10th P/F, 19-30 సం. వర్కర్స్/నర్సులు కావలెను భో+ వ+ జీ. 18 to 21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు. ✆ 94413 81678, 94413 82678

■ రామకృష్ణ హోం కేర్ సర్వీస్ (డీలక్స్) VJA, HYD. శ్రీమంతుల ఇళ్ళలో ముసలివారికి సేవ చేయుటకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు 10th P/F, 19-30 సం. వర్కర్స్/నర్సులు కావలెను భో+ వ+ జీ. 18 to 21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు. ✆ 94413 84123, 94413 86123

■ సువర్ణకుటీర్ రియల్‌ఎస్టేట్ (గుంటూరు) నందు (డోర్ టు డోర్) మార్కెటింగ్ చేయుటకు (M/F) కావలెను. Age: 18 to 30Yrs. ✆ 80743 50428, 83418 58665

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177738926.

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం:18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ: 9640648899

■ బజాజ్ అనుబంధ సంస్థ నందు రికవరీ కలెక్షన్ అనుభవం ఉన్న Male Candidate కావలెను. Salary or Commission ✆ 95538 51234

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ కొరకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అడ్మిన్స్, టీమ్‌లీడర్స్, మేనేజర్లు, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్ 10th ఆపైన చదివిన 20-50 సం. కలిగిన M/F కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. VRS, Ex. ఆర్మీ వారికి ప్రాధాన్యత ✆ 9441381122, 9440841122



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వారా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.